Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 31 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD






# గరీబోళ్ల కు సన్నబువ్వ

## 90.41 లక్షల రేషన్ కార్డుదారులకు లబ్ధి

## బీఆర్ఎస్ పాలనలో రెచ్చిపోయిన మిల్లర్లు

### దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సొమ్ము చేసుకున్నారు

### మాఫియా ఆగడాలకు చెక్ పెట్టేందుకే సన్న బియ్యం పంపిణీ

### హుజూర్‌నగర్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

### గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

### మంత్రివర్గ విస్తరణ, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ

### 2 గంటల పాటు సుదీర్ఘ సమావేశం

### ఏప్రిల్ 3న విస్తరణ ఉండే అవకాశం?

**సూర్యాపేట, మార్చి 30:** పేదల ఆకలి తీర్చేందుకే తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకా రం చుట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఆదివారం ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోరాటాల ఖిల్లా నల్లగొండ జిల్లా అని, ఇక్కడి మట్టిలోనే పోరాట పటిమ ఉందని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డిని జిల్లా ప్రజలు అత్యధిక మెజా ర్టీతో పార్లమెంట్‌కు పంపించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో రఘువీర్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించారన్నారు. నిరుపేదలకు కూడు.. గూడు అందివ్వాలన్నది నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాంక్ష అని, ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందజేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో నాటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు రూ.1కే బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, కానీ.. ఆ వెంటనే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయని, ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ ప్రభుత్వం రూ.2కు కిలో బియ్యం పేరిట ఆ పథకాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రంలో 90.41 లక్షల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వడ్లు పండించే జిల్లా నల్లగొండ అని, ఈ జిల్లా రైతులకే అత్యధి కంగా బోనస్, రైతు భరోసా వచ్చిందని వెల్లడించారు. ఇక్కడి రైతులు ఎంతో చైతన్యవంతులని కొనియాడారు. గత ప్రభు త్వం హయాంలో రూ.20 వేల కోట్ల విలువైన వడ్లను మిల్లర్లు దాచి పెట్టారని మండిపడ్డారు. రేషన్‌కార్డుదారుల నుంచి దొడ్డు బియ్యం సేకరించి, మళ్లీ వాటిని రీసైక్లింగ్ చేసి దోచుకున్నారని ధ్వజమెత్తారు. అలా మిల్లర్ల మాఫియా ఏటా రూ.10 వేల కోట్లు మిల్లర్లు సొమ్ము చేసుకున్నారన్నారు. ఆ దోపిడీకి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చేందుకే యూపీఏ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చిందని గుర్తుచేశారు.

**వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు పేదల పాట్లు పట్టలే..**

'పేదలకు సన్న బియ్యం అందించాలని 10 వేల పుస్తకాలు చదివిన గత సీఎం కేసీఆర్‌కు తోచలే. 10 ఏండ్ల పాలనలో ఏనాడూ పేదల కోసం ఆలోచన చేయలె. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్లే అని రైతులను బెదిరించిండు. ఇప్పుడాయన ఫాంహౌస్‌లో వరి పండిస్తున్నడు' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. నల్లగొండ రైతుల కోసం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎల్‌బీసీ టెన్నెల్ పనులు ప్రారంభించారని, మొత్తం 44 కిలోమీటర్ల సొరంగం పనుల్లో ఇప్పటివరకు 34 కిల్లోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లు పాలించి కూడా 10 కిలోమీటర్ల మేర అయినా పని పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చే వరకూ సొరంగం పనులు కదల్లేదని, పడావ్ పడిన ప్రాజెక్టులను తాము పునర్ధరిస్తున్నామని తెలిపారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మూడెళ్లలోనే కుంగిందని, రైతుల పాపం ఊరేకే పోదన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తాము చేయగలిగినన్ని పనులు చేపట్టామని, ముం దుకు అనుకున్న హామీలన్నింటినీ పూర్తి చేస్తామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి వడ్ల గింజనూ కొంటున్నామని, సన్నాలకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని తెలిపారు. 15 నెలల్లో రైతుల ఖాతాల్లో రూ.5 వేల కోట్ల రైతు భరోసా జమ చేశామని వివరించారు. రూ.20 వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని వెల్లడించారు. 2006లో తాను జడ్పీటీసీగా రాజకీ య ప్రయాణం మొదలు పెట్టానని, ఇప్పు డు ముఖ్యమంత్రిని కూడా అయ్యానని, సంకల్ప బలం ఉంటే ఎవరు ఏదైనా సాధించవచ్చని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి కోరిక మేరకు హుజూర్‌నగర్‌కు - మిగతా 2వ పేజీలో

# మోదీ మెచ్చిన రేణుక, చిన్నూబాయి



## మన్ కీ బాత్‌లో ఉట్నూరు ఆదివాసీ మహిళలపై ప్రశంసలు

## ఆరోగ్యానికి మేలు చేసే ఇప్పపువ్వు వంటకాల ప్రస్తావన

**ఆదిలాబాద్, మార్చి 30:** ప్రధాని నరేంద్రమోదీ నోట ఆది లాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ మహిళల మాటలు వినిపించడంతో జిల్లా ప్రజల్లో హరం వ్యక్తమవుతోంది. ప్రతి నెలా జరిగే మన్ కీ బాత్‌లో ఉట్నూరు ఏజె న్సీ ప్రాంతంలో ఇప్ప పువు సేకరిస్తూ ఉపాధి పొందుతున్న ఆదివాసీ మహిళలు రేణుక, ఆత్రం చిన్నూ బాయి గురించి మోదీ ప్రస్తావించారు. అడవు లనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు అడవిలో లభించే ప్రకృతి సంపదే ఉపాధి కల్పిస్తోంది. వేసవిలో మాత్రమే అడవు ల్లో లభించే ఇప్పపువును ఆదివాసీ మహిళలు సేకరించి, వాటి - మిగతా 2వ పేజీలో





హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం అట్టహాసంగా ఉగాది వేడుక జరిగింది. వేడుకలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. నవ వసంతంలో కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు.



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విచ్చేశారు. విశ్వావసు నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



ఆదివారం ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు. చిత్రంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మండలి బీఆర్ఎల్పీ నేత సిరికొండ మధుసూదనాచారి తదితరులు

# కాంగ్రెస్ నేతలకు కరప్షన్ వైరస్ సోకింది

### వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందడం తథ్యం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మార్చి30:** ఈ ఏడాది దొంగతనాలు ఎక్కువైతాయని, ప్రజాప్రతినిధులు,అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడతారని, కొత్త వ్యాధి ప్రబలుతుందని కూడా జ్యోతిష్య పండితులు చెబుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా కరీంనగర్ లోని తన నివాసగృహం లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనను గమనిస్తే జ్యోతిష్య పండితులు చెప్పేది నిజమేనన్పిస్తోందిని, ఏ శాఖలో చూసినా అవినీతి రాజ్యమేలుతోందన్నారు. కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకిందిని అన్నారు. కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదన్నారు. కాంగ్రెస్ కు కరప్షన్ వైరస్' సోకడం మూలంగా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారన్నారు బీఆర్ఎస్ 10 - మిగతా 2వ పేజీలో



# శ్రవణ్‌రావు అరెస్టు తప్పదా

పోలీసుల విచారణకు సహకరించని

ఫోన్ ట్యాపింగ్ నిందితుడు

పెద్దల పేర్లు బయటపెట్టని వైనం

విచారణ పరిణామాలను

సుప్రీంకోర్టుకు తెలపనున్న ప్రభుత్వం

శ్రవణ్‌రావుకు మధ్యంతర

రక్షణ తొలగించాలని కోరే అవకాశం

2వ పేజీలో ▶▶|

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..

### చొక్కాలు చించి.. జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి..

### హెచ్‌సీయూ భూములు టీజీఐఐసీకి ఇవ్వద్దని విద్యార్థుల నిరసన..

### ఈస్ట్ క్యాంపస్ వద్ద చదును చేస్తున్న జేసీబీలను అడ్డుకున్న విద్యార్థులు..

### విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ సిటీ బ్యూరో, మార్చి 30:** హెచ్‌సియు భూము లను ఇతరులకు కేటాయించొద్దని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియుకు చెందిన 400 ఎకరాల భూమిని టిజిఐఐసికి అప్పగించడంతో అధికారులు ఆ భూమిని చదును - మిగతా 2వ పేజీలో



వాయిస్ టుడే
జనాగ్రహం - మనసాక్షం
హైదరాబాద్
సోమవారం, 31 మార్చి, 2025

## మోదీ మెచ్చిన రేణుక, చిన్నూబాయి

(మొదటి పేజీ తరువాయి)

దారా తినుబండారాలను తయారు చేస్తూ వాటిని విక్రయించడం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఉట్నూరు ఐటీడీఏ దారా భీంబాయి ఆదివాసీ మహిళా సహకార సంఘం సభ్యులు ఆదివాసి ఆహారం పేరిట కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు. మహిళలు సేకరించిన ఇప్పపువును లడ్డూలు, గారెలు, కుడుములు, అంబలి వంటివి తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ఈ ఇప్పపువులో ప్రోటీ న్లు, విటమిన్ల లాంటి పోషకాలు సంవృద్ధిగా ఉన్నాయి. ఇప్పప్పువు వంటకాలను విక్రయిస్తూ ఎంతో లాభాన్ని, లాభానికి మించిన పేరుని సంపాదిస్తున్నారని మన్ కీ బాత్‌లో ప్రధాని ప్రశంసించారు. ఇప్పప్పువు వంటకాల తయారీలో ఆదివాసీ సం స్కృతి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. ఇలాంటి గిరిజన మహిళలు మన సమాజానికి ఎంతో ప్రేరణ కల్పిస్తారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేతలకు కరప్షన్ వెరస్ సోకింది

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారని, బీజేపీ చేసిన పోరాటాలవల్ల పింక్ వైరస్ పీడ విరిగిందిని తెలిపారు. పోరాటాలనే వ్యాక్సిన్ గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నారు. రేషన్ బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోందిని, రేషన్ షాపులతోపాటు అంతటా ప్రధాని ఫోటోలు కూడా పెట్టాల్సిందే అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పూర్తిగా నీరుగారుస్తున్నారని, శ్రవణ్ రావు సహా అందరికీ బెయిల్ వచ్చేలా కాంగ్రెస్సే సహకరిస్తోందన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ కాపాడుతోందన్నారు. దేశాన్ని విభజిస్తామంటూ బీఆర్ఎస్ నేతలు అవాకులు పేలుతూ దేశద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనయని, మరి కొద్దిరోజుల్లో ఆ ఈ పార్టీల అసలు రంగు బయటపడబోతోందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలను తీసుకున్నామని, అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం పొందడం తథ్యం అన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి కలిగిన పార్టీ... ఈ దేశ ధర్మం, సనాతన ధర్మం, హిందూ సమాజ సంఘటితం చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. ఒవైసీ ఆసుపత్రిలో ఉగ్రవాదులు దొరి కారు... దారుస్సలాం టెర్రరిస్టులకు అడ్డాగా మారిందన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అమ్ముడుపోయే పార్టీ మజ్లిస్ అని విమర్శించారు. విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపిపి వాసాల రమేష్ పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ టాపర్లు మహిళలే..

**జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేసిన టీజీపీఎస్సీ**

**మల్టీజోన్-2లో టాప్ స్కోర్ 550 మార్కులు**

**మల్టీజోన్-1లో టాప్ స్కోర్ 532.5 మార్కులు**

**అతి త్వరలో 1:2 నిష్పత్తిలో ప్రాథమిక ఎంపిక జాబితా విడుదల**

**ఆ తర్వాత అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన**



**హైదరాబాద్:** రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసు కొలువులుగా భావించే గ్రూప్-1 ఉద్యోగ నియామకాలకు సంబంధించిన అర్హత పరీక్షల ఫలితాల్లో మహిళలు టాపర్లుగా నిలిచారు. మల్టీజోన్-1, మల్టీజోన్-2 రెండుచోట్లా టాప్ ర్యాంకులను మహిళా అభ్యర్థులే సాధించారు. మల్టీజోన్-2లో టాప్ స్కోర్ 550 మార్కులు కాగా.. మల్టీజోన్-1లో 532.5 మార్కులు టాప్ స్కోర్‌గా ఉన్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం విడుదల చేసింది. ఉగాది పండుగ సందర్భంగా అభ్యర్థులకు తీపికబురు అందించే ఉద్దేశంతో తెలుగు నూతన సంవత్సరం తొలి రోజున జీఆర్ఎల్‌ను విడుదల చేసినట్లు కమిషన్ వర్గాలు తెలిపాయి.

జనరల్ ఇంగ్లిష్‌లో అర్హత సాధించిన వారే జాబితాలో..

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి గతేడాది ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 4,03,465 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. జూలై 7వ తేదీన ఫలితాలను విడుదల చేసింది. 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి 31383 మందిని మెయిన్స్ పరీక్షలకు ఎంపిక చేసింది. మెయిన్స్ పరీక్షలు గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించింది. మొత్తం 31,403 మంది పరీక్షలకు హాజరు కాగా.. 21,093 మంది మాత్రమే మొత్తం 7 పేపర్లూ రాశారు. ఈ నెల 10న అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల జాబితాను కమిషన్ విడుదల చేయగా..మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 24 వరకు కమిషన్ అవకాశం కల్పించింది. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ఏడు పేపర్లలో సాధించిన మొత్తం మార్కుల వివరాలతో కూడిన జీఆర్ఎల్‌ను కమిషన్ తాజాగా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి ఉంచింది. జనరల్ ఇంగ్లిబ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే జనరల్ ర్యాంకింగ్ జాబితాలో ఉన్నారు. **అభ్యర్థి లాగిన్‌లో మార్కుల మెమోలు:** పేపర్ల వారీగా అభ్యర్థుల మార్కులను కమిషన్ విడుదల చేసింది. అభ్యర్థుల లాగిన్‌లో మెమోలు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వారి టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్, పుట్టిన తేదీ, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీల ద్వారా లాగిన్ అయ్యాక పేజీని తెరిచి మెమోను డౌన్‌లోడ్ చేసుకోవాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఈ మెమోలు ఏప్రిల్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని కమిషన్ కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే జీఆర్ఎల్ ఏప్రిల్ 28వ తేదీ వరకు నెలరోజుల పాటు అందుబాటులో ఉంటుందని వివరించారు. ప్రస్తుతం విడుదల చేసిన జీఆర్ఎల్ ఆధారంగా త్వరలో 1:2 నిష్పత్తిలో ప్రాథమిక ఎంపిక జాబితాను విడుదల చేయనున్నట్లు కమిషన్ వర్గాలు తెలిపాయి. అలాఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టిన తర్వాత తుది ఎంపిక జాబితాను ప్రకటిస్తారు. అభ్యర్థులు అన్నిరకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు అనెక్జర్-6 ప్రకారం నిర్దేశించిన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఇలావుండగా హైకోర్టు ఆదేశాలతో మెయిన్స్ పరీక్షలు రాసిన అభ్యర్థుల (స్పోర్ట్స్ కోటా విషయంలో 20 మంది కోర్టును ఆశ్రయించారు) వివరాలను విడుదల చేయలేదు. లాగిన్ విషయంలో అభ్యర్థులకు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే కమిషన్ టెక్నికల్ డెస్క్‌ను 040-23542185, 040-23542187 ఫోన్ నంబర్లలో లేదా 'హెల్ప్‌డెస్క్(ఎట్)టీఎస్‌పీఎస్సీ.జీఓవీ.ఇన్'లో సంప్రదించవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది.

# గరీబోళ్లకు సన్నబువ్వ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తామని, ఎమ్మెల్యేల కోరిక మేరకు మిర్యాలగూడెం, దేవరకొండకు యంగ్ ఇండియా గురుకుల పాఠశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం అంతకు ముందు హుజూర్‌గర్ నియోజకవర్గ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,160 ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.

**అద్భుతమైన పథకానికి శ్రీకారం: మంత్రి ఉత్తమ్**

సన్న బియ్యం పంపిణీ అద్భుతమైన పథకమని, పేదల కడుపు నింపేందుకే తమ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఇంత పథకం తాను ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గ నుంచి ప్రారంభం కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే, లబ్ధిదారులు వాటిని తిరిగి అమ్మేస్తున్నారని, అదే సన్న బియ్యం అందజేస్తే భేషుగ్గా తింటారనే ఉద్దేశంతో పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని తాను గతంలోనూ పార్లమెంట్‌లో ప్రస్తావించానని, కానీ.. తన అభ్యర్థనను ఏ ప్రభు త్వమూ పట్టించుకోలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప ఎన్నికల ఉన్న చోటే కొత్త రేషన్‌కార్డులు ఇచ్చిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు స్థానంలో మూడు రంగుల కార్డు, గులాబీ కార్డు స్థానంలో గ్రీన్ కార్డు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.



# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..



(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు ఆదివారం ప్రయత్నించారు. దీంతో విద్యార్థులు మధ్యాహ్నం అక్కడికి వెళ్లి ఆ భూమిని చదును చేస్తున్న జెసిబిలను అడ్డుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా పోలీసులు. విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో విద్యార్థులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో తరలించారు. పలువురు విద్యార్థుల చొక్కాలు చింపి, విద్యార్థినుల జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి మరి పోలీసులు అరెస్టు చేయడం పట్ల హెచ్సీయూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అది ప్రభుత్వ భూమి అని అక్కడ అభివృద్ధి పనులు చేయబడితే పర్యావరణం నాశనం అవుతుందని, నిరాశ్రయం అవుతాయని అన్నారు. ఉపసంహరించుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని విద్యార్థులు హెచ్చరించారు. రాత్రి హెచ్ సి యు వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. హెచ్‌సియు విద్యార్థులపై పోలీసులు దాడి చేసిన విషయాన్ని ఏబీవీపీ నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. హెచ్సీయును కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పార్టీస్తోందన్నారు. పోలీసులు విద్యార్థులపై ఇష్టానుసారంగా దాడి చేస్తారా అని ప్రశ్నించారు. హెచ్ సి యు భూముల వేలాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసులు దాడి చేయడానికి ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు రాష్ట్ర కమిటీలు ఖండించాయి. విద్యార్థులపై దాడి, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసనగా ఏడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

**రాష్ట్రంలో పెరిగిన అణచివేత ధోరణి: కేటీఆర్**

రాష్ట్రంలో ప్రభుత్వ అణచివేత విపరీతంగా పెరిగిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హెచ్‌సీయూ భూములను వేలం వేయడాన్ని నిరసి స్తూ ఆదివారం ఆందోళన చేస్తున్న విద్యార్థులతో పాటు జర్నలిస్టులనూ పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై కేటీఆర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ ను, భావప్రకటన హక్కుని అణచివేస్తున్న తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఈ అరాచకత్వానికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన దేశంలోని ప్రతీ పట్టణానికి వెళ్లి ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ గురించి ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ తెలంగాణలో తమ సొంత పార్టీ పాలనలో జరుగుతున్న అరాచకత్వంపై ఎందుకు మౌనంగా ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ద్వంద్వ ప్రమాణాలను ఇప్పటికైనా పక్కనబెట్టి, ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాస్వామిక పాలన చేసేలా తమ పార్టీకి ఆదేశాలు ఇవ్వాలని కేటీఆర్ రాహుల్ గాంధీకి సూచించారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులతో పాటు జర్నలిస్టులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థులపై లాఠీచార్జీ అమానుషం**

**హైదరాబాద్, మార్చి 30:** హెచ్‌సీయూ భూముల వేలం వేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన చేపట్టగా.. వారిపై లాఠీచార్జి చేసిన పోలీసుల తీరు ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కేంద్ర మం త్రి బండి సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టల్ రూముల్లోకి వెళ్లి విద్యా ర్థులపై విచక్షణారహితంగా పోలీసులు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. పలువురు విద్యార్థులను లాక్కె ళ్లి వ్యాన్లలోకి ఎక్కించి అదుపులోకి తీసుకున్న విషయాన్ని ఏబీవీపీ విద్యార్థి నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయ డం అమానుషమని ఆయన పోలీసులపై మండిపడ్డారు. ప్రభుత్వ భూము లను తెగనమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా.. భావితరాలకు గజం జాగా కూడా మిగిల్చరా అని అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పోలీసులతో భయపెట్టించి కాంగ్రెస్ పాలన చేయాలనుకుం టోందని ధ్వజమెత్తారు. వర్సిటీ భూములకే రక్షణ లేకపోతే ఎలా అని నిలదీ శారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని, హెచ్‌సీయూ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తక్షణమే అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీకి మహాలక్ష్మి షాక్

**విడుదల కాని రూ.650 కోట్ల బకాయిలు..**

**శనివారంతో ఆర్థిక సంవత్సరం చివరి పనిదినం పూర్తి... ఇక ఆ నిధులు మురిగిపోయినట్లేనన్న అనుమానాలు**

**హైదరాబాద్:** మహిళల ఉచిత ప్రయాణాలకు సంబంధించి ఆర్టీసీకి రీయింబర్స్ చేయాల్సిన మొత్తంలో దాదాపు రూ.650 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బకాయిపెట్టింది. ఆర్థిక సంవత్సరం ముగియటానికి మరో రోజు మాత్రమే మిగిలి ఉంది. ఆది, సోమ, మంగళవారాలు వరుస సెలవులు. శనివారం పనివేళలు ముగిసే సమయానికి ఆ మొత్తం విడుదల కాలేదని తెలిసింది. దీంతో ఇక అవి మురిగిపోతాయన్న ఆందోళన ఆర్టీసీలో వ్యక్తమవుతోంది. ఆర్టీసీకి గతేడాది బడ్జెట్‌లో రూ.4,084 కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందులో దాదాపు రూ.800 కోట్లు బకాయి ఉండగా, వారం క్రితం రూ.156 కోట్లు విడుదలయ్యాయి. మిగతావి అలాగే పేరుకుపోయి ఉన్నాయి. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మహాలక్ష్మి పథకం వరకు మాత్రమే సరిపోతాయి. ఇతరత్రా అభివృద్ధి పనులకు, రాయితీ బస్‌పాసుల సర్దుబాటుకు సరిపోవు. ఇప్పుడు బడ్జెట్ నిధులు కూడా పూర్తిగా విడుదల కాని



పక్షంలో, మహాలక్ష్మి భారాన్ని కూడా ఆర్టీసీ మోయాల్సి వస్తుంది. బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగినందున.. మహాలక్ష్మి కేటాయింపులను రూ.5,500 కోట్లకు పెంచాలని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఆర్టీసీ కోరింది. కానీ, సర్కారు రూ.4,400 కోట్లే కేటాయించింది.

**గతంలోనూ అంతే..:** 2023 బడ్జెట్‌కు సంబంధించి కూడా గతేడాది చివరలో కొన్ని నిధులు విడుదల కాలేదు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,500 కోట్లు బడ్జెట్‌లో చూపగా, చివరికి రూ.500 కోట్ల వరకు చేతికి అందకుండా పోయాయి. మరోసారి అదే దుస్థితి ఎదురుకావటం ఆర్టీసీకి ఇబ్బందిగా మారబోతోంది. శనివారం ఆలస్యంగానైనా నిధులు విడుదలై, తదుపరి పనిదినం రోజు ఖాతాలోకి చేరే



# జగ్గారెడ్డి ఏ వార్ ఆఫ్ లవ్ ..!

**హైదరాబాద్:** టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి నటిస్తూ నిర్మిస్తున్న సినిమాలో భాగంగా ఆఫీస్ ను ప్రారంభించారు. జగ్గారెడ్డి ఏ వార్ ఆఫ్ లవ్ పేరుతో సినిమాను నిర్మించడంతో పాటూ అందులో నటిస్తున్నారు జగ్గారెడ్డి. ఉగాది పండుగ సందర్భంగా సినిమా ఆఫీస్ ను నందినగర్‌లో ప్రారంభించారు జగ్గారెడ్డి. జగ్గారెడ్డి చిత్రానికి వడ్డీ రామానుజం దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా ఆఫీస్ ప్రారంభోత్సవంలో భాగంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'నేను ఇటీవల ఢిల్లీ లో చెప్పినట్టు జగ్గారెడ్డి ఏ వార్ ఆఫ్ లవ్ పేరుతో సినిమా స్టార్ట్ చేస్తున్నాము. ఉగాది పండుగ సందర్భంగా సినిమా ఆఫీస్ ను ప్రారంభించాము. నా నిజ జీవితంలో జరిగిన సంఘటనల సమాహారంగా ఈ సినిమా వుంటుంది. నా నిజ జీవితం పాత్రలో నేను నటిస్తున్నాను. మిగతా విషయాలు త్వరలో ప్రకటిస్తాం' అని పేర్కొన్నారు.జగ్గారెడ్డి కూతురు ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆమె మాట్లాడుతూ.. నాన్న జీవితంలో ఎన్నో కష్టాలు పడి ఈ స్టేజ్ కి వచ్చారు. ఆయన జీవితం ఒక ఇన్సిరేషన్ అని పేర్కొన్నారు.

# శ్రవణ్‌రావు అరెస్టు తప్పదా

**హైదరాబాద్, మార్చి 30:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడైన మీడియా చానల్ అధినేత శ్రవణ్‌రావును పోలీసులు అరెస్టు చేస్తారా? ఆయనను అరెస్టు చేయకుండా కల్పించిన మధ్యంతర రక్షణను తొలగించాల్సిందిగా సుప్రీంకోర్టును కోరతారా? అంటే.. అవుననే అంటున్నాయి పోలీసు వర్గాలు. శ్రవణ్‌రావు వ్యవహారశైలి ఇదేవిధంగా కొనసాగితే ఆయనను అరెస్టు చేయక తప్పదని సీనియర్ పోలీసు అధికారులు అంటున్నారు. శనివారం పోలీసు విచారణకు హాజరైన శ్రవణ్‌రావు.. విచారణాధికారికి పూర్తిగా సహకరించలేదని తెలుస్తోంది. నాటి ప్రభుత్వ పెద్దల నుంచి తనకు వచ్చిన ఆదేశాల మేరకు కొన్ని ఫోన్ నెంబర్లను పోలీసు అధికారి ప్రణీత్‌రావుకు ఇచ్చానని అంగీకరించిన శ్రవణ్‌రావు.. ఆ పెద్దలు ఎవరంటే మాత్రం మౌనం వహించారని సమాచారం. గతేడాది మార్చిలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదవగా, ఆ వెంటనే శ్రవణ్‌రావు విదేశాలకు పారిపోయారు. దీంతో "ఈ కేసులో మీ ప్రమేయం లేకపోతే ఎందుకు విదేశాలకు పారిపోయారు? అక్కడి నుంచి ఎవరెవరితో మాట్లాడారు?" అని పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్రవణ్‌రావు సూటిగా సమాధానాలు ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే ఈ కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావు సెల్‌ఫోన్లలోని వాట్సాప్ సందేశాలను ఆయన ముందు పెట్టి ప్రశ్నించడంతో కొన్ని ప్రశ్నలకు మాత్రం అరకొర జవాబులు ఇచ్చినట్లు సమాచారం. ఏప్రిల్ 2న మరోసారి విచారణకు హాజరుకావాలని దర్యాప్తు అధికారులు నోటీసు జారీ చేశారు. అప్పటికీ ఆయన వ్యవహార శైలి అలాగే ఉంటే.. విచారణ తీరును సుప్రీంకోర్టుకు వివరించి శ్రవణ్‌రావుకు ఇచ్చిన మధ్యంతర రక్షణను తొలగించాల్సిందిగా పోలీసులు కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రవణ్‌రావు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 2న తిరస్కరించడంతో ఆయన తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. శ్రవణ్ రావు దేశానికి తిరిగి వచ్చి విచారణకు సహకరించదలచుకుంటే అప్పటివరకు ఆయనపై కఠినచర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఆయన విదేశాల నుంచి వచ్చి పోలీసుల విచారణకు హాజరయ్యారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 30(వాయిస్ టుడే): యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ... ప్రకృతిలో వచ్చే మార్పులకు శుభ సూచకంగా జరుపుకునే ఉగాది పర్వదినము సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్టు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలియజేశారు.

సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లూయిస్ బ్రెయిలీ భవన్లో ఉగాది రోజున సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు.సూరారం సిఐ భరత్ కుమార్, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ లు మాట్లాడుతూ గతమెంతో ఘనమనీ, భవిష్యత్ ఇంకా బాగుంటుందని భావిస్తూ విశ్వావసులో ముందుకు సాగిలని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, సంఘం స్థాపించిన అనతి కాలంలోనే చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పంచాంగం ఒక సూచిక లాంటిదని, దానిలోని అంతర్యం గ్రహించి తదనుగుణంగా నడుచుకుంటే అంతా సుఖమయమవుతుందని సూచించారు.వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా తిథి వార నక్షత్ర యోగ కరణాలనే పంచాంగాలు అంటారని, తిథి సంపదలను, వారం ఆయుష్యును, నక్షత్రం పాప హరణ, యోగం రోగనివారణ. కరణం విజయాన్ని సూచిస్తుందని శ్రీరామ శర్మ సూచించారు. ఈ సంవత్సరం నవనాయకులలో సూర్యుడు రాజైనందున ప్రతిరోజూ సూర్యనమస్కారాలు చేసుకుంటే ఎలాంటి ఆపదలు సంభవించవని అన్నారు.ఈ సందర్భంగా ఏసిపి దంపతులతో పాటు సిఐ లు భరత్ కుమార్, గడ్డం మల్లేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డిసబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, జై శ్రీరామ్ నగర్ కాలని అధ్యక్షుడు చంద్రశేఖర్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణు ముదిరాజ్ లను సంఘం సభ్యులు శాలువాలు, వేదాశీర్వచనాలతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం ఆలపించిన లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భక్తి గీతాలు అందరిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, సుబ్బలక్ష్మి సంజీవరావు, గీతా శ్రీధరాచార్యులు, రంగారావు, హైమ శివభాస్కర్, రాజీ ఫణింద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం తన ధర్మపత్ని విజయలక్ష్మీ,కుమార్తె డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్రలతో కలిసి కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వారు గుడి చెట్టు ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయలు కొట్టి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ సందర్భంగా వేద పండితులు సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆశీర్వచనాలు పలికారు

### తెలంగాణ అష్టైశ్వర్యాలతో వర్థిల్లాల్లి: ఎంపీ రవిచంద్ర

తెలంగాణ రాష్ట్రం పాడిపంటలు అష్టైశ్వర్యాలతో వర్థిల్లాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.తమ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో నిండూ నూరేళ్లు జీవించాలని ఎంపీ రవిచంద్ర శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.



## టింకు గౌడ్ యువసేన ఆధ్వర్యంలో చిన్నారులకు ఉగాది పచ్చడి పంపిణీ

కంటోన్మెంట్ మార్చి 30 (వాయిస్ టుడే ప్రతినిధి) : విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు టింకు గౌడ్ యువసేన ఆధ్వర్యంలో న్యూ బోయిన్పల్లి లో దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద చిన్నారులకు ఉగాది పచ్చడి గ్లూకాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ యువ నాయకుడు టింకుగౌడ్ హాజరై చిన్నారులతో కాసేపుసరదాగా గడిపి చిన్నారులకు పచ్చడి,తో పాటు చల్లటి టాటా గ్లూకోస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ బోయిన్పల్లి వాసులకు ఉగాదినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవి ప్రసాద్, యశ్వంత్, శ్రీకాంత్, మహేందర్, నితిన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఉగాది నూతన సంవత్సరం పురస్కరించుకొని శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ %డ% కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకొని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..విశ్వవసు నామ సంవత్సరం సందర్భంగా శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి అనుగ్రహం ప్రజలపై ఉండాలని కోరారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## రంజాన్ సందర్బంగా కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మైనారిటీలకు తోఫా పంపిణీ

కుత్బుల్లాపుర్ మార్చ్ 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ (లాడ్డు) మరియు మల్లికార్జున్ రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సొందరి సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ,నయీమ్ ,సంతోష్ గౌడ్ ,శేఖర్ మెడ శ్రీనివాస్ ,తదితరాలు పాల్గొన్నారు.





## బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన మాజీ చైర్మన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే ) మార్చ్ 30 ః యువత విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఎంతో ఉందని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు నాగారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ లో బ్యాడ్మింటన్ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపాలిటీ చైర్మన్ హాజరై మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు ఉగాది పర్వదినం కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోర్టు ప్రాంతాన్ని పరిశీలించి యువకులతో కలిసి ఆటల్లో పాల్గొన్నారు అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ బ్యాడ్మింటన్ కోర్టు నుండి యువకులు మంచి క్రీడాకారులుగా తయారై జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని నాగారం మున్సిపాలిటీ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు సమకూర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు యువకులతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు



## నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం

### అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కె రాజు పటేల్

కూకట్పల్లి, మార్చి 30(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్ కె రాజు పటేల్ ఎన్నికైనారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించి.. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్, కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథన్, కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్, సురేష్ సింఘానియా, రవీందర్, అడ్వైజర్ సురేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది పచ్చడి పంపిణీ చేసిన జంపన్న ప్రతాప్

కంటోన్మెంట్ మార్చి 30 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని బోయిన్ పల్లి బస్టాప్ వద్ద మానేమ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. అనంతరం పండగ సందర్భంగా ప్రజలకు ఉగాది పచ్చడి, భక్షంను, పంపిణీ చేశారు కొత్త సంవత్సరం ప్రారంభం కావడం తో ప్రజలఅందరికి మంచి జరగాలని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.ప్రభుగుప్త, రాజు,మధు,వర ,పవన్, చోటు,శశి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం మత సామరస్యానికి పండుగలు ప్రతీకలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్పల్లి, మార్చ్ 30(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రంజాన్ మాస సందర్భంగా మూసాపేట జమా మసీదులో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, రాఘవేంద్ర, శైలేష్ ,సంతోష్, శివ చౌదరి, చున్ను పాషా, మోసిన్, నయీమ్, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## "కారణజన్ముడు కేసీఆర్"పాట ఆవిష్కరణ

### తెలంగాణ పల్లెను చిగురింప చేసిన కేసీఆర్"

### "కారణజన్ముడి పాటను ఆవిష్కరించిన వద్దిరాజు"

తెలంగాణ పల్లెలు తిరిగి పునర్జీవనం పొందడానికి కారకుడు స్వరాష్ట్ర సాధకుడు కేసిఆర్ అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణను దేశానికే ధాన్యాగారంగా మార్చి పల్లెలు పచ్చగా పరిఢమిల్లటానికి కేసీఆర్ కారకుడని దేశమే గుర్తించిందని తెలిపారు. విశ్వనామ సంవత్సరం సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని "కారణజన్ముడి" ఉగాది పాటను ఆదివారం సాయంత్రం తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు. తీపి చేదులు గెలుపోటములు ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ కు బాగా తెలుసునని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అన్ని రంగాలలో సమున్నతంగా నిలిపేందుకు దశాబ్ద కాలం కృషి చేసిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని, అందుకే ఆయన కారణజన్ముడని కొనియాడారు. ఈ పాటను చిత్రీకరించిన "ఫస్ట్ రీల్" సంస్థను అభినందించారు. ఫస్ట్ రీల్ 2025 కారణజన్ముడి పాటతో ప్రారంభం కావడం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్, ఫస్ట్ రీల్ సంస్థ ఎం.డి. జూలూరు శివసాగర్, పాట రచయిత ఎం.రజినీకాంత్ టి.సాయిప్రవల్లిక పాల్గొన్నారు.



## శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ఉగాది వేడుకలు ఘనం

### పంచాంగ శ్రవణం..ఉగాది పచ్చడి వితరణ... పాల్గొన్న పట్టణపుర ప్రముఖులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో ఆదివారంరోజు శ్రీ విశ్వ వసు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది వేడుకలను ప్రారంభించి పంచాంగ శ్రవణం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర పంచాంగం ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ ఆలయ ధర్మకర్తలు సోమ రవీందర్ రెడ్డి కాలియా స్వాతి నాగరాజు పట్టణ పుర ప్రముఖులు దేవరకొండ నరసింహా చారి ,వడిచెర్ల కృష్ణ యాదవ్ కోళ్ల దుర్గాభవాని గంగాధర్, సాబన్కార్ వెంకటేశ్, నాగిల్లి శ్రీనివాస్ రెడ్డి నాకోటి నాగరాజు చిన్నదారి బలరాం దర్గా ఇదేందర్ కురాన్ పరమేష్ కరిపే నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే రంజాన్ పండుగ ఉత్సవాల ఏర్పాట్లు అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పరిశీలన

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నేడు రంజాన్ సందర్భంగా ఈద్గా లొ అంజుమల్ ఇస్లాహుల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు నమాజ్ కు ఏర్పాటు పూర్తి స్థాయి లొ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు అంజూమ్ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ కమిటీ అధ్యక్షులు ఎంఏ. రహీం. గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, ఇక్బాల్ చౌదరి. అభిద్ అలీ. ఇల్యాస్. మజర్. అమీన్ మైమన్. ఎండీ షరీఫ్. ఫరూక్.ఎండీ సలాద్దీన్.నేహాల్. వాసీమ్ తదితరులు పాల్గున్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

కరీంనగర్,మార్చి30 (వాయిస్ టుడే): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్,సేవా భారతి కరీంనగర్ పట్టణం సీతారాంపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరేపల్లి ఉప బస్తిలో శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో పంచాంగ శ్రవణం, కాషాయ ధ్వజాలు,ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దమనిషి కోట బుజ్జన్న,విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దవులూరి మురళీధర్,నగర వ్యవస్థ ప్రముఖ్, పాదం రమేష్ , నగర సేవా ప్రముఖ్, మీయపురం రామకృష్ణ, మండల తిన్ సేవ ప్రముఖ్, గుర్రం వెంకటేష్, మండల తిన్ శరీరక్ ప్రముఖ్, అది సందీప్, బారి జితేందర్, తదితరులుపాల్గొన్నారు

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

### ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, మార్చి (వాయిస్ టుడే): కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం వేద బ్రాహ్మణుడు రామకృష్ణాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి వారి గోత్ర నామాలతో పంచాంగం చెప్పించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# బస్వాపురం ప్రాజెక్టుకి రూ.500 కోట్లు కేటాయించాలి

**:-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు రూపాయలు ఇవ్వాలి**

**మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి...సిపిఎం రాష్ట్రనాయకులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు కేటాయించి తక్షణమే పూర్తి చేసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, మండల వ్యాప్తంగా లింక్ రోడ్లు, కాల్వపై బ్రిడ్జిల నిర్మాణం, ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని కోరారు. శనివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం డిప్యూటి తహశీల్దార్ కే. కళ్యాణ్ కి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో నేటికీ ఇండ్లు, ఇండ్లా స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మాణానికి 10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో లింకు రోడ్ల సమస్య ఉన్నదని వాటిని పరిష్కరించాలని కోరారు. అనాజిపురం రాయపహడు మధ్యన, బస్వాపురంలో ఉసిల్లవాగు మధ్యన, ముత్తిరెడ్డిగూడెంలో బసవపురం కాల్వపైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం, పెంచికల పహాడ్ ఇతర గ్రామాలకు పోవడానికి జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేయాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి చెరువు ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ఆ నీటి ద్వారా అనాజిపురం చెరువును నింపాలని డిమాండ్ చేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న రుణమాఫీని, రైతు భరోసాను రైతులకు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పేరుక పోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నరసింహ్మ, శాఖ కార్యదర్శులు బోడ ఆంజనేయులు, నేదునూరి వెంకటేశం, కూకుట్ల కృష్ణ, మండల నాయకులు దయ్యాల మల్లేశం, నరాల చంద్రయ్య, గుండెబోయిన దానయ్య , బండి శ్రీను, తోటకూరి నాగరాజు, ఐలయ్య, మల్లేష్, తెల్జూరి మాణిక్యం, గంగాధరి భాను, ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎర్రబోన నర్సింహ, మేకల భాను, చిన్నం కృష్ణంరాజు, సబిత, బాసాని యాదయ్య, సిలువేరు సత్తయ్య, బోనగిరి రాములు, పల్లెర్ల స్వామి, నర్సింహ, పద్మ, చంద్రమ్మ, జంగంపల్లి రాజు, ఎలిమినేటి ఐలయ్య, నారికాడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 39 వ డివిజన్ బిజెపి శ్రేణులతో కలిసి మన్ కీ బాత్ వీక్షించిన పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్, మార్చి30 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ విద్యానగర్ లో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి మన్ కి బాత్ ని వీక్షించారు. ఈ ప్రోగ్రాం అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది శ్రోతలు మన్ కి బాత్ కి సహచరులుగా మారారన్నారు. ముఖ్యంగా దేశం నలుమూలల నుంచి సేకరించిన సమాచారంతో, ఆదర్శమైన అంశాలు,విజయాల ను ఆకాశవాణి ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రధాని మోదీ చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రతి నెలలో చివరి ఆదివారం రోజున సానుకూల సమాచారం కోసం దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారనేది మన్ కీ బాత్ రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు.న్యాత ప్రవీణ్. ప్రదీప్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రంజాన్ శుభాకాంక్షలు



రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి రంజాన్ (రమదాన్) పర్వదినాన్ని జరుపుకుంటున్న తెలంగాణలోని ముస్లిం సమాజానికి దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదరసోదరీమణులకు ఎంపీ రవిచంద్ర శు భాకాంక్షలు చెప్పారు. రంజాన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు నెల రోజుల తమ ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. క్రమశిక్షణ, ప్రేమ, దయ, కరుణ, శాంతి,సహనం, సౌభ్రాతృత్వాన్ని ఇస్లాం బోధిస్తున్నదని,ఇవి నాడు,నేడు, ఏనాటికైనా అనుసరణీయం, ఆచరణీయం అని ఎంపీ వద్దిరాజు వివరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని చెప్పారు. ముస్లింల భద్రత, సంక్షేమానికి ఎంతగానో ప్రాధాన్యతనిచ్చారని, బీఆర్ఎస్ సీనియర్ నేత మహమూద్ అలీని హోం శాఖతో ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు. అలాగే,మైనారిటీలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను గురుకులాలను పెద్ద సంఖ్యలో ప్రారంభించారని, విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించాలనుకునే యువతకు 20 లక్షల చొప్పున ఉచితంగా అందించడం జరిగిందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,000,16 రూపాయలు ఉచితంగా అందించారని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. కేసీఆర్ సుపరిపాలనలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ దావతులతో పాటు చీరలు, దుస్తులు, నిత్యావసర సరుకులను బహుమతిగా ఇవ్వడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఈ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకోవలసిందిగా ముస్లిం సమాజాన్ని ఎంపీ వద్దిరాజు కోరారు.

# కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం

**బెజ్జంకికి వ్యవసాయ కళాశాల మంజూరు**

**ఉగాది వేళ మరో తీపి కబురు**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**



మానకొండూరు, మార్చి 30 (వాయిస్ టుడే): బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాల మంజూరయిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గ్రామంలోని కోదండ రామాలయం లో విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రాశుల వారి జాతక ఫలాలను చెప్పడమే కాకుండా కవ్వంపల్లి రాశి ఫలాన్ని పంచాంగ ప్రవచకులు వివరించారు. అంతకు ముందు తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేకు పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మానకొండూర్ మంజూరు చేయించుకోగా,ఇప్పుడు వ్యవసాయ కళాశాల కూడా మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. దసరా పండగ రోజున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, వ్యవసాయ కళాశాల మంజూరైనట్టుగా తీపి కబురును ఉగాది రోజున ప్రజలకు అందిస్తున్నామన్నారు. బెజ్జంకిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుతో మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధిలో మరో ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహిస్తున్న ఈ వ్యవసాయ కళాశాలను మానకొండూరు నియోజకవర్గంలోని బెజ్జంకి మండలానికి మార్చాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగానే ఈనెల 28న రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ ఉత్తర్వుల నేపథ్యంలో బెజ్జంకి మండలంలో పూర్తి స్థాయిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు,ఇతర అవసరాలతో ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనను పంపాలని ఆ ఉత్తర్వులో ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారాణి తెలిపారు. బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి రెండు విద్యాసంస్థలు మంజూరైనట్టుగా ఎమ్మెల్యే చెప్పారు. వ్యవసాయ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తానని ఆయన చెప్పారు. వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిన సీఎంకు, ఎందుకు సహకరించిన మంత్రులకు ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని వేగవంతం చేశానని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. రోడ్డు లేని చోటల్లా రోడ్లు వేశామని,రోడ్డు నిర్మాణాలలో ఎస్సీ కాలనీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ పథకం కింద అర్హులైన వారు దరఖాస్తులు తీసుకోవాలని,ముఖ్యంగా అనుభవం ఉన్న రంగాలకు సంబంధించిన యూనిట్ల కోసమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి రవీంద్ర చారి, మర్రి ఓదెలు యాదవ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్.ఎస్ ఎల్ ఎన్ గౌడ్, ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ కుమార్,నాగిశెట్టి రాజయ్య, గడ్డం మార్కండే య, మాడ తిరుపతి రెడ్డి దూలం దేవేంద్ర, వీరస్వామి తోట శ్రీనివాస్, రాములు, వాల అంజుత్ రావు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపగోని బసవగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి నాంపల్లి తిరుపతి, మీస సత్యనారాయణ,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మడుపు ప్రేమ కుమార్, కొండ్ర సురేష్, తమ్మిశెట్టి రాజేష్, కానిగంటి రమేష్ పాల్గొన్నారు.

# విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి

## బండి సంజయ్ కుమార్



కరీంనగర్,మార్చి 30 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన తెలుగు ప్రజల వారసత్వ పండుగ. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రపంచ ప్రజలందరికీ శుభాలు కలిగించాలని కోరుకుంటున్న, ఈ సంవత్సరం ప్రజలందరికీ సమృద్ధిగా ఆదాయం పెరగాలి. సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నా అన్నారు.కరీంనగర్ లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోంది. మోదీ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలి. ఈ ఏడాది దొంగతనాలు ఎక్కువైతాయని, ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడతారని, కొత్త వ్యాధి ప్రబలుతుందని కూడా జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పాలనను గమనిస్తే జ్యోతిష్య పండితులు చెప్పేది నిజమేనన్పిస్తోంది. ఏ శాఖలో చూసినా అవినీతి రాజ్యమేలుతోంది. కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకింది.కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదు.'కాంగ్రెస్ కరప్షన్ వైరస్' మూలంగా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారు. బీజేపీ చేసిన పోరాటాలవల్ల పింక్ వైరస్ పీడ విరిగింది. కాంగ్రెస్ కరప్షన్ వైరస్' బారినుండి బీజేపీ ప్రజలను కాపాడుకుంటాం. పోరాటాలనే వ్యాక్సిన్ గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నాం. సన్నబియ్యం పంపిణీని స్వాగతిస్తున్నాం. బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోంది. ఒక్కో కిలోకు రూ.40లు మోదీ సర్కారే చెల్లిస్తోంది. సన్న బియ్యంవల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం రూ.10 మాత్రమే. రాష్ట్ర సర్కార్ చేసే ఖర్చు కంటే మూడు రెట్లు అదనంగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వెంటనే రేషన్ షాపులతోపాటు అంతటా ప్రధాని ఫోటోలు కూడా పెట్టాల్సిందే. ఫోన్ ట్యాపింగ్ కేసును పూర్తిగా నీరుగారుస్తున్నారు. శ్రవణ్ రావు సహా అందరికీ బెయిల్ వచ్చేలా చేసి కాంగ్రెస్సే సహకరిస్తోంది. గత ఎలక్షన్ ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ కాపాడుతోంది. అందుకే ఏడాదిన్నరైనా అరెస్ట్ కాదు కదా.కనీసం నోటీసులిచ్చి విచారణ కూడా చేయడం లేదు. ప్రజలను దారి మళ్లించడానికి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నాయి. దేశాన్ని విభజిస్తామంటూ బీఆర్ఎస్ నేతలు అవాకులు పేలుతూ దేశద్రోహానికి పాల్పడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలూ మూడు కుమ్మక్కైనయ్. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనయ్. మరి కొద్దిరోజుల్లో ఆ 3 పార్టీల అసలు రంగు బయటపడబోతోంది. బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదు? జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాం. మజ్లిస్ ను గెలిపించేందకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకుంటోంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలను తీసుకున్నాం.అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం పొందడం తథ్యం.ఆర్ఎస్ఎస్ దేశభక్తి కలిగిన సంస్థ. ఈ దేశ ధర్మం, సనాతన ధర్మం, హిందూ సమాజ సంఘటితం చేసేందుకు నిరంతరం క్రుషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్.ఆర్ఎస్ఎస్ ఏనాడూ ఉగ్రవాదులను పెంచి పోషించలేదు.ఉగ్రవాదులకు బెయిల్ కోసం ఏనాడూ పాటుపడలేదు.ఒవైసీ ఆసుపత్రిలో ఉగ్రవాదులు దొరికారు. దారుస్సలాం టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. ఆర్ఎస్ఎస్ ఆఫీసులో దేశభక్తిపరులుంటారు. మజ్లిస్ కు తెలంగాణ అంతటా పోటీ చేసే దమ్మే లేదు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అమ్ముడుపోయే పార్టీ మజ్లిస్.ఒవైసీ కుటుంబ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఏ పార్టీకైనా కొమ్ముకాసే తత్వం మజ్లిస్ ది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు దమ్ముంటే జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి వేర్వురుగా పోటీ చేయాలి. లేనిపక్షంలో ప్రజలు ఆ పార్టీలకు గుణ పాఠం చెప్పడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి హుజురాబాద్‌లో బీసీ ఆజాది నిరవధిక దీక్ష

## – బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్



హుజురాబాద్ మార్చ్ 30 (వాయిస్ టుడే): దేశవ్యాప్త కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్ ను పార్లమెంట్లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి హుజురాబాద్ లో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరావధిక రిలే నిరాహార దీక్షలను ఏర్పాటు చేసుకున్నట్లు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ తెలిపారు.

ఈ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బీసీ వర్గాలు నేటికీ వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని జనాభాలో 52శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని హక్కులు హరించబడుతున్నాయని అన్నారు, స్వాతంత్ర భారతదేశంలో బీసీలు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బీసీల విముక్తికోసం బీసీ ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు, స్వతంత్రానికి పూర్వమే 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన లెక్కలు కులాల వారిగా లెక్కలు చేసి హక్కులను పంచిందని కానీ స్వతంత్ర భారతదేశంలో బీసీల హక్కులు హరించబడి ఉన్నాయని బీసీలకు హక్కులు కావాలంటే మొదట లెక్కలు కావాలని లెక్కలు లేని సాకు వల్ల కోర్టులు బీసీల హక్కులకు అడ్డుపడుతున్నాయని అన్నారు, దేశవ్యాప్తంగా కుల గణన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కానీ ప్రభుత్వం తమ కుర్చీలు కాపాడుకోవడానికి బీసీలను మోసం చేస్తుందని అన్నారు, కాబట్టి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత దేశవ్యాప్త ఉద్యమంతో కులగణన సాధించేందుకు గత 15 రోజులుగా డిల్లీలో అన్ని రాజకీయాల పార్టీల కార్యాలయాల్లో నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ కుల గణన కోసం ఒప్పిస్తున్నారని, ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బీసీల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని చేయబోతున్నామని ఏప్రిల్ ఒకటి నుంచి హుజురాబాద్ లో నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ గొప్ప కార్యక్రమం

## - ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



జమ్మికుంట మార్చ్ 30 (వాయిస్ టుడే): దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే మన్ కి బాత్ గొప్ప కార్యక్రమం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం రోజు జమ్మికుంట పట్టణంలోని 165 వ బూత్ (హౌసింగ్ బోర్డ్ కాలనీ)లో సంపత్ రావు బూత్ శ్రేణులతో కలసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఉండే అనేక రకాల విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3 వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈరోజు వరకు 120 ఎపిసోడ్ లల్లో అనేక రకాల కొత్త కొత్త విషయాలను, దేశ ప్రజల జీవన విధానంతో ముడిపడి వుండే అనేక విషయాలను మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దేశంలోని కోట్లాది మందిని మన్ కీ బాత్ ద్వారా చైతన్యపరిచి, వారి జీవన విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి వ్యక్తిగత నిర్మాణం, దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రజలను తయారు చేస్తున్నాడని సంపత్ రావు కితాబిచ్చాడు. ప్రతినెల చివరి ఆదివారం వచ్చే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం కోసం దేశ ప్రజలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తారని, తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చూసి నిత్య జీవితంలో ఉపయోగపడే అనేక విషయాలు తెలుసుకోవాలన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించి నరేంద్ర మోడీ చెప్పే విషయాలను ప్రజలకు తెలియజేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు బిజెపి సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవీందర్, బిజెపి నాయకులు మోడం రాజు, బూరుగుపల్లి రాము, ఉడుగుల మహేందర్, 165వ బూత్ నాయకులు కొలను సంతోష్ రెడ్డి, భాష బోయిన కొమురయ్య, పసునూటి శివ, ముంజల సాయి, సతీష్,మంగ పురుషోత్తం, తోడేటి వంశీ,శ్రీవర్ధి ప్రవీణ్,మేడిపల్లి రమేష్, మసాడి లింగారావు,గోనె రమేష్, గంద్ర రాజు,లింగంపల్లి దేవేందర్, న్యాత రాజు,రేనుకుంట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవాలు

కరీంనగర్,మార్చి 30(వాయిస్ టుడే): 33వ డివిజన్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం,హెలిపాడ్ గ్రౌండ్ లో శ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవాలను మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా విశ్వక్సెన పూజ పుణ్యాహవచనము, అఖండ దీపస్థాపనము, ఉత్సవాంగీకారము, ఋత్విగ్వరణం, రక్షాబంధనము,గణపతి హెూమము,ద్వారా తోరణా పూజ, గోమాతృ పూజ, గోసూక్త హావనం నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పండితులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలి: వీఎన్ఆర్

కరీంనగర్,మార్చి 30 (వాయిస్ టుడే): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక విద్యానగర్లోని రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనంలో పంచాంగ శ్రవణ కార్యక్రమానికి వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొని ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి సుభిక్షంగా ఉండి సమాజ శ్రేయస్సుకై అనునిత్యం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉగాది నాడు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాలను సాధించే విధంగా ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు మన అందరికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజిత రెడ్డి వెన్నం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చెప్పాల రాజిరెడ్డి,గన్ను మహేశ్వర్ రెడ్డి,విద్యానగర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## జాతీయ వాద జర్నలిస్టులను ఐక్యం చేస్తున్న డబ్ల్యుజెఐ

### విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,మార్చి30 (వాయిస్ టుడే): జాతీయ భావాలు కలిగిన జర్నలిస్టులను ఐక్యం చేసే ఉద్దేశంతో ఏర్పాటై, దేశవ్యాప్తంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని వెలువరించడం అభినందనీయమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.స్థానిక చైతన్యపురి లోని మహాశక్తి ఆలయంలో డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నాంది పడాలని, వారి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జాతీయ భావజాలంతో, దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేస్తున్నదని గుర్తు చేశారు. డబ్ల్యూజేఐ తెలంగాణ శాఖ రాష్ట్రంలో చేపట్టిన విస్తరణ కార్యక్రమాలు, జర్నలిస్టు సమాజం నుండి వస్తున్న ఆదరణ అంశాలను యూనియన్ నేతలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఓవైపు జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే, మరోవైపు సంఘం ఆధ్వర్యంలో ప్రజాహిత, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పటిష్టమైన జర్నలిస్టు సంఘంగా ఎదగడానికి కార్యాచరణ సిద్ధం చేశామని, త్వరలోనే గ్రామీణ జర్నలిస్టుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్రస్థాయి గ్రామీణ జర్నలిస్టుల పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ, సభ్యులు డిఎస్ ప్రసాద్, గంగం రాజు, కస్తూరి ప్రభాకర్, ఎస్ మహేష్, ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు జాదవ్, శరత్ కుమార్ రావు,ఠాకూర్ సంతోష్ సింగ్, రవీందర్ రెడ్డి, నార్సని కేదారి పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఖమ్మం, మార్చి 30 ( వాయిస్ టుడే ): ఉగాది పర్వదినాన ప్రభాత్ టాకీస్ రోడ్డు రామాలయం ఎదురుగా గల శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో స్వామివారికి పంచామృతాభిషేకము , సహస్ర నాగవల్లి దళార్చన , విశేష పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ విశేష పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తాంజనేయ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాన్ని తీసుకొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారని దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ తెలిపారు . ఆయురారోగ్యాలతో , సిరి సంపదలతో , ఆనందోత్సవంగా ఈ సంవత్సరం అంతా కొత్త కాంతులతో విరజిల్లాలని ఆకాంక్షిస్తూ భక్త యావత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు . విశ్వావసు' నామ సంవత్సరం అనగా ఇది విశ్వంవసు అనే 2 పదాల కలయిక . 'విశ్వం వాసయతి' అంటే విశ్వానికి నివాసాన్ని కలిగించినవాడు భగవంతుడు అని అర్థం . ఈ పేరు మహావిష్ణువుకూ వర్తిస్తుందని , శుభకారకుడైన శ్రీహరి పేరిట ఉన్న ఈ ఏడాది అందరిలో సంతోషాన్ని , ప్రేమానురాగాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తా

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, మార్చి 30 (వాయిస్ టుడే): పేదల ప్రజల సొంతింటి కల నెరవేరుస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శనివారం మండలంలోని పోచారం పరిధిలోని రేఖ్యాతండాలో శంఖు స్థాపం కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు మద్దెల యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకవచ్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి వారి కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ సంకల్పమని అన్నారు. సామజిక బాధ్యతగా కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ క్యాక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఏఎంసీ డైరెక్టర్లు గోపాల్ నాయక్, పూర్ణచందర్, నాయకులు మద్దెల యాకయ్య, అనపురం శ్రీనివాస్, సైదులు, సతీష్, సీతారాం నాయక్, కరుణాకర్ హరికున మహేష్ వినోద తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారికి ప్రధానమైన పండుగ ఉగాది

**– పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకయ్య**



పెద్దవంగర, మార్చి 30 : తెలుగు ప్రజలకు సంవత్సరాది పండగే ఉగాది పండుగని పోచారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉగాది వేడుకను పురస్కరించుకొని ఆయన విలేకరులతో మాట్లాడారు. రుతువులను అనుసరించి ఈ ఏడాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరం. ఉగాది నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కనుక ఇది తెలుగువారి మొదటి పండుగని పేర్కొన్నారు. ఈరోజు నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయని, ప్రతీ తెలుగు కుటుంబం ఈ ఉగాది పండుగను విధిగా జరుపుకుంటారని తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంతో అందరి జీవితాల్లో ఆనం దం వెల్లివిరియాలి. పోచారం గ్రామ ప్రజలకు మరియు పెద్దవంగర మండల ప్రజలకు అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



ఖమ్మం, మార్చి 30 ( వాయిస్ టుడే) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉగాది పచ్చడి తయారు చేసి పార్టీ కార్యకర్తలకు అందజేశారు. బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు సహకారంతో పండుగ సందర్భంగా పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విశ్వావసు నామ తెలుగు వారి ఉగాది పండుగ ప్రజల్లో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. పండుగ ప్రతి కుటుంబం ఆనందంగా జరుపుకోవడానికి ఆర్థికంగా వెసులుబాటు వుండే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. కులాలు, మతాలు అతీతంగా ఈ పండుగ జరుగుతుంది అని, ఇప్పుడు పండుగలను కూడా బీజేపీ ప్రభుత్వం రాజకీయం చేస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగం ఆనందం వుండే విధంగా ప్రభుత్వ విధానాలు వుంటే రైతు సోదరులు ప్రతి పండుగను ప్రశాంతంగా జరుపుకుంటారు అని తెలిపారు. దేశ ప్రజలు అంతా ఆనందంగా జీవించటం అనేది ఈ రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కూడా ప్రజల జీవితాల్లో ఆనందం నింపే లాగా ఆ విధానాలు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# పంచముఖాంజనేయ స్వామి దేవాలయానికి వెండి షటారి బహుకరణ

ముదిగొండ మండలం మార్చి 30 వాయిస్ టుడే : ఆదివారం పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి మిట్టపల్లి మల్లికార్జున్ మేనత్త మరియు మామయ్య కుటుంబ సభ్యులు చోడవరపు శ్రీనివాసరావు,పార్వతి ,కొడుకు వంశీ కోడలు పద్మజ పేర్ల మీదుగా వెండి షటారిని పంచముఖాంజనేయ స్వామి దేవాలయానికి అందజేయడం జరిగింది మరియు వారి బంధుమిత్రులు రామకృష్ణ, మరియు తోడేటి వీరభద్రం, మరియు భక్త బృందం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు వెండి షటారి ఇచ్చినటువంటి కుటుంబ సభ్యులకు పంచముఖాంజనేయ స్వామి దేవాలయం అందరి తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు అలాగే శ్రీరాముని ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని దేవాలయ అర్చకులు రాజాచార్యులు ఆశీర్వదించారు.



# దాతలకు సన్మానం



కోదాడ/నడిగూడెం, మార్చ్ 30(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం శ్రీరంగాపురం లో వేంచేసియున్న అభయాంజనేయ స్వామి విగ్రహానికి . ఖమ్మం జిల్లా , నేలకొండపల్లి మండలం చెన్నారం కు చెందిన కందిమల్ల నాగేశ్వరరావు, కృష్ణవేణి ,దంపతులు , ఆంజనేయస్వామి కి వెండి తమలపాకుల దండ బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం కమిటీ చైర్మన్ అల్లు ప్రసాద్, కమిటీ సభ్యులు, ఉప్పలయ్య, సత్యనారాయణ, పుల్లయ్య, మంగయ్య, వీరబాబు, సైదులు, గోవిందు, రహీముద్దీన్ యాదగిరి ,హుస్సేన్ , రంగయ్య, తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, గ్రామ పెద్దలు లింగయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గుంటి రఘునాథస్వామి దేవాలయంలో అలరించిన ఉగాది కవి సమ్మేళనం



కోదాడ, మార్చి 30(వాయిస్ టుడే ప్రతినిధి): కవి సమ్మేళనాలు సాహిత్యాభిరుచిని పెంపొందిస్తాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు.ఆదివారం ఉగాది సందర్భంగా కోదాడ శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయం లో ఏర్పాటు చేసిన సంగీత, సాహిత్య ఉగాది కవి సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రయోజనాలు గావించి, తదనంతరం మాట్లాడుతూ కవుల భావాలు కవితల రూపం లో సమాజాన్ని చైతన్య పరుస్తాయన్నారు. విశ్వావసు నామ సంవత్సరం ప్రజలకు సౌభాగ్యాలు తేవాలన్నారు.ప్రతి ఏడాది శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయ కమిటి వారు కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా 30మంది కవులు కవితలు వినిపించి అలరించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యం లో కవులను శాలువాలతో సన్మానించారు. సాహితీ వేత్త విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, కవి సమ్మేళన కన్వీనర్ సేకు శ్రీనివాసరావు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, కిట్స్ కళాశాల డైరెక్టర్ సిచ్ నాగార్జున రావు, ఆలయ కమిటీ సభ్యులు వేనెపల్లి శ్రీనివాసరావు, కొమరగిరి రంగారావు,ఆలయ పూజారి నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, జి ఎల్, కవులు, భక్తులు పాల్గొన్నారు.



# అలరించిన ఉగాది కవిసమ్మేళనం

ఖమ్మం, మార్చి 30 ( వాయిస్ టుడే): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం పట్టణంలో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన ఆంగోతు జయవాసు సమన్వయ కర్తగా జరిగిన కవి సమ్మేళ్లనం ను ప్రారంభిస్తూ ఈ రోజు సమాజం అనేక రుగ్మతలతో అందకారం పులుముకుంటూ గ్రామాలు పట్టణాలు నగరాలు అనగరిక పోకడ లతో అత్సవ్యస్తంగా ఉందని, అభివృద్ధి పేరుతో అడవులు నదీ నదాలు భూమి ఆకాశం కాలుష్యం తో విషయం నింపుతూ మానవ మనుగడకు పెనుసవాలుగా నిలిచిందని లెనిన్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తూ భవిష్యత్ కోసం మన రచనలు చైతన్య%శీ% చేసే కృషి చేయాలని డ్రగ్స్ తాగుడు వంటి దు రాలవాట్లను వాటి అనర్థ లను తెలియజేసేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాడే%శీ%ట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేసే సాహిత్య ఎల్లప్పుడూ ప్రజల గుండెలో నిలుస్తుందని ఆకోవకు చెందిన సాహితీ వేత్తలు మా దగ్గర కవిసమ్మేళ్లనం నిర్వహించడం చాలా సంతోషం అంటూ ఎప్పుడైనా మా దగ్గర సాహిత్య సభలు జరుపుకోవడానికి స్వాగతి స్తామని తెలియజేశారు. కవి సమ్మేళ్లనం లో సి హెచ్ ఆంజనేయులు, శంకర్ రెడ్డి, యడవల్లి శైలజ, కె వసంత జెస్సన్, గాజుల భారతి, చిన్న హుస్సేన్, శోభనాద్రి, యువకవి గుడిసె రాజశేఖర్, వీరబాబు, నల్ల కృష్ణ, వేంకట నరసయ్య, చాగంటి కృష్ణ మూర్తి, వీరభద్రం, సంగమేశ్వర్ రావు, చారి, విజయ్ కుమార్ తదితరులు పాలుగోని తమ కవితాగానం తో సభను అలరింప జేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 30: ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# ఉగాది సందర్భంగా ఎల్లమ్మకు బోనాలు



ముదిగొండ మండలం మార్చి 30 వాయిస్ టుడే : ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలోని గౌడులు తమ కులదైవమైన ఎల్లమ్మకు బోనాలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం ఉదయం రజకులు ఇంటిముందు మామిడి, వేప తోరణాలు కట్టారు. మహిళలు ఒక్కపొద్దులతో బోనాలు, నైవేద్యం తయారు చేసిన డప్పువాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో ఎల్లమ్మ గుడికి బోనాలు తీసుకెల్లి సమర్పించారు. గ్రామాన్ని, పాడిపశు సంపద, పిల్లపాపలను చల్లంగా చూడు అంటు ఎల్లమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం, మార్చి 30 ( వాయిస్ టుడే ) రంజాన్ పండుగను సోమవారం జరుపుకోనున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబురంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

# ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



(వరంగల్ )వాయిస్ టుడే మార్చి 30: ముస్లిం సహోదరులకు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసమని, 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మేయర్ కోరుకున్నారు. మహా నగర ప్రజలందరు సుభీక్షం గా సంపూర్ణ ఆరోగ్యం తో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లాహ్ ఆశీర్వాదాలు అందాలని మేయర్ ప్రార్థించారు.

# కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ మరియు టీజీవో సంఘాల ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం




కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 30: తెలుగువారి నూతన సంవత్సరం అయినటువంటి శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సరమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ మరియు టీజీవో సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు వేద పండితులు శ్రీ ఆంజనేయ శర్మ మరియు వారి శిష్య బృందం చే శ్రీ విశ్వావసు నామ నూతన ఉగాది వేడుకలు మరియు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది.. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో రాష్టం మరియు కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి అని చిన్న పాటి ఒడిదొడుకులు ఉన్న పాలనాపరమైన ముందు చూపుతో సమస్యలు తొలగుతాయి అని నతెలిపారు.

గౌ జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలను తీసుకురావాలని తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శు భాకాంక్షలు తెలుపుతూ,మహిళా పండితుల పంచగా శ్రవణం ప్రశంసిస్తూ, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ మరియు టీజీఓ సంఘాలను అభినందించారు.

పండితులు శ్రీ ఆంజనేయ శర్మ గారు మాట్లాడుతూ కలక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందని,మహిళా పండితులతో పంచగా శ్రవణం మొట్టమొదటి సారిగా మన కామారెడ్డి లో జరిగినది అని తెలియజేసారు. పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగినది.. ఇట్టి కార్యక్రమంలో..

జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్

నరాల వెంకట్ రెడ్డి...జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ మరియు సాయి రెడ్డి టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు.. సహధ్యక్షులు ఎం చక్రధర్.. కోశాధికారి ఎం దేవరాజు..ఉపాధ్యక్షులు లక్ష్మణ్..జాయింట్ సెక్రెటరీ గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు..మరియు ఉద్యోగులు పాల్గొన్నారు..

# హుస్నాబాద్ పట్టణంలో హెూటల్ యజమానులకు స్టీల్ చాయ్ గ్లాసులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,డిపీవో దేవకీ దేవి , పీఏసీ చైర్మన్ శివయ్య ,ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్**



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 31 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు పురపాలక సంఘ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా హెూటల్ యజమానులకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు/ ప్లాస్టిక్‌ను నిరోధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హెూటలలో చాయ్ తాగినప్పుడు ప్లాస్టిక్ గ్లాస్ లో తాగడం ద్వారా అనారోగ్యాలకు గురవుతున్నాం

అందుకే హుస్నాబాద్ పట్టణంలోనీ అన్ని హెూటల్ లకి స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. హుస్నాబాద్ నియోజవర్గం లో నియోజకవర్గంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసేలా చొరవతీసుకున్నారు. ప్రతి హెూటల్ కి వంద గ్లాసుల చొప్పున ఇచ్చాం. హుస్నాబాద్ టౌన్ లో 50 హెూటల్ లు ఉన్నాయి హెూటల్ లలో స్టీల్ గ్లాసులు వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మంత్రులకు మట్టి కుండలు మట్టి పాత్రలు గ్లాసులు మట్టి జగ్ లు ఉగాది పచ్చడ కుండ ను శాలివాహన సంఘం సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రం లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవుతుంది. చిన్న గ్రామాల్లో 500 కిట్స్, పెద్ద గ్రామాల్లో 1000 కిట్స్ తో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నాం. ఎవరికి అవసరం ఉంటే వారికి ఇచ్చే విధంగా గ్రామాలకు ఇస్తున్నాం అవి ప్రతి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా ఇస్తాం మెయింటెనెన్స్ చార్జెస్ తప్ప అదనంగా వస్సులు చేయము ప్లాస్టిక్ ను మన జీవితం నుండి దూరం చేయాలి.



## పోలీస్ స్టేషన్లో ఉగాది ఉత్సవాలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 30: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల ఉగాది పచ్చడి తయారుచేసి కార్యాలయ సిబ్బందితో కలిసి సేవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారుడు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ :కామారెడ్డిలోని షబ్బీర్ అలీ నివాసంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ బిక్కనూర్ కు చెందిన మధుసూదన్ రెడ్డికి సీఎం సహాయనిధి చెక్కు 2లక్షల రూపాయలు లబ్దిదారునికి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.



## కామరెడ్డి ఎడ్ల ప్రదర్శనలో సదర సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ : కామారెడ్డి సదర్ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ఉగాది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణము, ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.

## కామరెడ్డి విక్టరీ మార్కెట్లో సదర్ సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల ప్రదర్శన గేరిగంటి లక్ష్మీనారాయణ



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 30: ఉగాది పండగ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రం వీక్లీ మార్కెట్, గాంధీ గంజ్, హరిజనవాడ, పెద్దమ్మగల్లి, భారత్ రోడ్, గోపాల స్వామి రోడ్, హరిజనవాడల లోని పురాతన గ్రామ దేవతల ( పెద్దమ్మ, దుర్గమ్మ, ముత్యాలమ్మ, రాజు రాజేశ్వరి, నల్ల పోచమ్మ, ఉరడమ్మ, మత్తడి పోచమ్మ, మల్లన్న, లస్మమ్మ, పోతలింగయ్య, శివ కేశవ కిష్టమ్మ, కోదూరి హనుమాన్, కట్ట మైసమ్మ, మంద మైసమ్మ, గడి మైసమ్మ, వేణుగోపాల స్వామి, కాళికాదేవి, కింది వాడకట్టు పోచమ్మలు మొదలైన దేవతల చుట్టూ మరియు మహాత్మ గాంధి, అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శనతో రైతులు, కుల సంఘాల వారు, యువజన సంఘాల వారు పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లను రంగురంగులతో చూడ ముచ్చటగా అలంకరించి గ్రామ దేవతల చుట్టూ ఎడ్ల బండ్లతో ప్రదక్షిణలు నిర్వహించారు. ఇట్టి ఎడ్ల బండ్ల ప్రదర్శనను తిలకించేందుకు పూర ప్రముఖులందరూ పట్టణ నాలుములల నుండి ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇట్టి ఎడ్ల బండ్ల ప్రదర్శనకు కామారెడ్డి పట్టణ ఆబివృద్ధి సదరు సంఘం వారు గ్రామ దేవతల ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేయగా, కామారెడ్డి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లు ఊరేగింపు తిరిగే ప్రాంతాల్లో మొరం, లైట్లు, మంచినీరు, టేంట్లు ఏర్పాటు చేయగా కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి %ఖూా% అధికారి మరియు పట్టణ %జ×% చంద్రశేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు




హనుమకొండ, వాయిస్ టుడే: స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఈరోజు ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు హనుమకొండ నగరంలోని శ్రీ భద్రాఖాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. ఈ స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో నూతన అభివృద్ధి సాధించాలని, హనుమకొండ జిల్లా ప్రజలందరూ కూడా అష్టైశ్వర్యలతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరుకున్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ కుమార్, జక్కుల రవీందర్ యాదవ్, కాజీపేట తహసిల్దార్ బావు సింగ్, నాయకులు మాడిశెట్టి రాజ్ కుమార్, గన్నారపు కమల్, పి. సదానందం, గద్దల శివ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో కాషాయ జెండా ఆవిష్కరణ

చేవెళ్ల..మార్చి 30(వాయిస్ టుడే)ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో హిందూ బంధువులంతా కలిసి ప్రధాన అర్చకులు రాజేశ్వరి జోషి ఆధ్వర్యంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఒకరికొకరు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై కాషాయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా డాక్టర్ భోజు శ్రీనివాస్ నియామకం

**నియామక పత్రం అందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి**



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 30 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ భోజి శ్రీనివాస్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా ఈరోజు ప్రొఫెసర్ యూనివర్సిటీ ఆఫ్ వైస్ ఛాన్సలర్ గంట చక్రపాణి నుండి ఆర్డర్ తీసుకున్నాడు ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతవాసికి ప్రాంత ప్రజలు ప్రముఖులు ఆయన అభిమానులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురడం జరిగింది



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 30: యాడారం గ్రామంలో. ఉగాది సందర్భంగా ముదిరాజ్ చౌరస్తాలో ముదిరాజ్ సదరు సంఘం అధ్యక్షులు పిడుగు స్వామి అధ్యవరంలో ముదిరాజ్ జండా ఎగరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పుట్ట నరసింహులు అంది రాజయ్య మాజీ సర్పంచ్ మండల వెంకటేశం మెట్టు రాములు అందే దేవరాజు పిడుగు చిన్నస్వామి అందే మధు పిడుగు మల్లయ్య జంగిటి రాజు తెలంగాణ మహాసభ ఆధ్వరంలో ఈరోజు కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ యాడారం గ్రామంలోప్రతి సంవత్సరం ఇలాగే పెద్దమ్మ ఆలయం వద్ద పంచాంగం ప్రతి ఒక్కరికి ఎలా ఉందో చెప్పించుకోవడం జరుగుతుంది నిన్న ప్రకటించిన జిల్లా ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఇలాగే మండలాలలో గ్రామాలలో ముదిరాజ్ సోదరులు ఉగాది సందర్భంగా ముద్రాజ్ జెండా ఎగురవేయడం జరుగుతుంది.



## కామారెడ్డి టౌన్ బిజెపి ఆధ్వర్యంలో ఎడ్ల బండి ప్రదర్శన

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 30 : ఉగాది పర్వదిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో ఎడ్ల బండ్ల ఊరేగింపులో భాగంగా ముస్తాబై బైలెల్లిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారి ఎడ్ల బండి... ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి ముట్క్యారి శ్రీనివాస్ విపుల్ జెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పథకాలు"ఆర్థిక అభివృద్ధికి చేటు..!

**ప్రభుత్వాలు విద్యా,వైద్యం పై అధిక నిధులు కేటాయించాలి.**

**కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ ప్రథమ వర్ధంతి.**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య.**

వాయిస్ టుడే న్యూస్, మర్చి 30 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 319వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ విధంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు ఈతకోట గోపాలకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉచిత పథకాలను ప్రకటిస్తున్నారు, అనంతరం అప్పుల ఊబిలో ముంచుతున్నారని,ఇది ప్రజలకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని,ప్రజలకు అవసరమైన విద్య,వైద్య రంగాలలో అధిక నిధులు వెచ్చించాలని, అంతేగాని ప్రజలకు అవసరం లేని ఉచిత పథకాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయకుండా రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు తమ మేనిఫెస్టోలను ప్రకటించాలని నత్తి మైసయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు,చిల్ల అంజయ్య,గరుగుల యాకయ్య, సాయి బండారి,యేసు రాజు, రాపోలు నాగేందర్, శ్రీశైలం,సవరపు బయన్న,కంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.వి ఫౌండేషన్ చలివేంద్రాలు" ప్రారంభం

**9 సంవత్సరాలుగా పీర్జాదిగూడ ప్రజల దాహార్తిని తీరుస్తున్న తుంగతుర్తి రవి.**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్.**

వాయిస్ టుడే న్యూస్, మర్చి 30 మేడిపల్లి : వేసవి తాపంలో అల్లాడిపోతున్న పీర్జాదిగూడ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని చలి వేంద్రాల"ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడిపల్లి %జ×% గోవింద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ




మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నేతలు పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి పీర్జాదిగూడ ప్రజలకు దాహాన్ని తీర్చడమే కాకుండా ఆర్వి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తుంగతుర్తి రవిని అభినందిస్తున్నానని అన్నారు.అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన వంతు సామాజిక బాధ్యతగా మానవసేవే మాధవసేవగా భావించి ఆర్ వి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం ఉగాది రోజున చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని భవిష్యత్తులో ఆర్.వి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులకు, మహిళా అధ్యక్షురాలు, మహిళలలు,వివిధ కాలనీల అధ్యక్షులకు, యువతకు, కార్పొరేషన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.